

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం | 08 అక్టోబరు 2025

పేజీలు 8


## వాల్మీకి రామాయణం

# ఆదర్శ కుటుంబ జీవనానికి మార్గనిర్ధేశం



◆ రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వాల్మీకి మహర్షి రచించిన రామాయణం ఆదర్శ కుటుంబ జీవన విధానానికి మార్గనిర్ధేశం అని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకుని పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి మంత్రి ఫరూక్, వాల్మీకి సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పూల మాలలు వేశారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఆదికవిగా మానవ జాతికి చిరస్మరణీయమైన రామాయణాన్ని రచించారని గుర్తు చేశారు. ఆయన జీవితం,ధర్మబోధనలలో నిగూఢమైన మానవతా మిగతా 2లో



మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతున్న రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

## ఉన్నత విద్య చదివే విద్యార్థులకు

# ప్రభుత్వం భరోసా

- పావలా దడ్డీతో విద్య రుణాలిస్తాం
- రాష్ట్రంలో నూతన బీసీ గురుకులాలు ఏర్పాటు..
- వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేరుస్తాం
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- కర్నూలులో ఘనంగా వాల్మీకి రాష్ట్ర స్థాయి జయంతి వేడుకలు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను పురస్కరించుకుని కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో మంగళవారం వాల్మీకి జయంతి ఉత్సవాలను రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌లు ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలతో కలిసి జ్యోతి ప్రజ్వళన చేసి, వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిగతా 2లో



జ్యోతి ప్రజ్వళన చేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

# నగర ప్రగతే మా ధ్యేయం



- రూ. 4.23 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- నగరాన్ని స్మార్ట్ సిటిగా తీర్చిదిద్దేందుకు చర్యలు
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్

**కర్నూలు కేఎంసీ, మేజర్ న్యూస్ :** కర్నూలు నగర ప్రగతే తమ లక్ష్యమనిరాష్ట్రపరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. మంగళవారం నగరంలోని వివిధ వార్డుల్లో రూ.4.33 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి, కమిషనర్ పి. విశ్వనాథ్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు. 48వ వార్డు అమీర్ హైదర్‌ఖాన్ కాలనీలో సీసీ రోడ్లు, 13వ వార్డులో బసవాసర్కిల్ వద్ద సెంట్రల్ మీడియన్ అభివృద్ధి మిగతా 2లో

## ఈనెల 16న శ్రీశైలానికి ప్రధాని రాక



-బీజేపీ ఏపీ రాష్ట్ర చీఫ్ పివిఎన్ మాధవ్
-ఎంపీ బైరెడ్డి శబరితో కలిసి శ్రీశైలంలో ఏర్పాట్లు పరిశీలన
-మల్లన్నను దర్శించుకున్న మాధవ్

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను ఆంధ్రప్రదేశ్ బిజెపి చీఫ్ మాధవ్ మంగళవారం దర్శించుకున్నారు.శ్రీశైలంలో ప్రధాని పర్యటన నేపథ్యంలో ఎంపీ బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, దేవస్థానం ఈవో శ్రీనివాసరావుతో కలిసి ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 16న భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం పర్యటించనున్నారని, ఆయన పర్యటన శ్రీశైలం పర్యాటక అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. ఆంధ్ర ప్రాంతానికి ప్రజలకు మిగతా 2లో

# శ్రీశైలం ఆరు గేట్లు ఎత్తివేత

- ఇన్ ఫ్లో 1,23,810 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 2,33,814 క్యూసెక్కులు
- జలాశయంలో పూర్తిస్థాయి నీటి నిల్వలు



డ్యామ్ 6 గేట్ల ద్వారా నీరు విడుదల అవుతున్న దృశ్యం

# వాల్మీకి భవన్ నిర్మాణం కోసం రూ.1 కోటి విరాళం

- ఎస్టీ హెూదా వస్తుందని ఆశిద్దాం
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** వాల్మీకి భవన్ నిర్మాణం కోసం రూ.1 కోటి విరాళం ఇస్తానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. కర్నూలులో వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకులకు ఎస్టీ హెూదాకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పూర్తి అవగాహన మిగతా 2లో



సూర్య
www.suryaa.com



# ఉన్నత విద్య చదివే బీసీ విద్యార్థులకు ప్రభుత్వం భరోసా

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడుతూ రాష్ట్రంలో మరిన్ని నూతన బిసి సంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. వెనుకబడిన తరగతుల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని అందులో భాగంగా బిసి విద్యార్థుల ఉన్నత విద్య కోసం పావలా వడ్డీకే విద్యా రుణాలు అందచేయనున్నట్లు వెల్లడించారు. వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేలా కృషి చేస్తామని ప్రకటించారు. వాల్మీకి రచించిన రామాయణం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిందన్నారు. రామాయణం కేవలం మత గ్రంథం మాత్రమే కాదని కుటుంబ విలువలు, నైతిక విలువలు బోధిస్తూ, సమాజ నిర్మాణానికి దిక్సూచిగా పనిచేస్తోందన్నారు. వాల్మీకులను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయడమే టిడిపి ధ్యేయమన్నారు. సూపర్‌సిక్స్ పథకాలలో మెగా డిఎస్‌సి, జిఎస్‌టిలో ఎక్కువ లబ్ది చేకూరింది బిసిలకేనన్నారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ వాల్మీకుల ఎస్‌టి హోదాకు సంబంధించి సిఎం చంద్రబాబునాయుడుకు పూర్తి అవగాహన ఉందన్నారు. ప్రస్తుతం డబల్ ఇంజన్ సర్కార్ ఉన్నందున ఇందుకోసం సిఎం కృషి ఫలించి సానుకూల ఫలితాలు వస్తాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కాపు భవన్, బిసి భవన్‌ల నిర్మాణానికి రూ.కోటి చొప్పున ప్రకటించారని అలాగే వాల్మీకి భవన్‌కు టీజీవి సంస్థ నుండి రూ.కోటి విరాళం ఇచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ఎంపి బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కర్నూలు, అనంతపురం జిల్లాల్లో వాల్మీకులు చదువులో చాలా వెనుకబడి ఉన్నారన్నారు. వారి విద్యాభివృద్ధి కొరకు విద్యార్థులకు వసతి గృహాలు అధికంగా ఏర్పాటు చేయాలని మంత్రి సవితను కోరారు. వాల్మీకులు వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. వాల్మీకులు ఐకమత్యంతో మెలిగి అభివృద్ధిలోకి రావాలని కోరారు. అనంతపురం ఎంపి అంబికా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే మహర్షి వాల్మీకి రాష్ట్ర స్థాయి జయంతోత్సవం వేడుకలను కర్నూలులో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వాల్మీకి అంటే ఒక నమ్మకం, విశ్వాసం, ధైర్యం, చరిత్ర అన్నారు. ఎమ్మెల్సీ బిటి నాయుడు మాట్లాడుతూ రామాయణ మహాకావ్యాన్ని రచించిన మహర్షి వాల్మీకి గతంలో రత్నాకరుడుగా ఉండి వాల్మీకిగా మారడం గురించి వివరించారు. వాల్మీకుల కోరిక అయిన ఎస్‌టి సాధనకు సిఎం చంద్రబాబు ఆశీర్వాదం వల్ల కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులుగా ఉన్న ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపిలు, మంత్రులు కృషి చేస్తారన్నారు. 2017లో అప్పటి సిఎం చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వానికి వాల్మీకులను ఎస్‌టిలుగా గుర్తించాలని విన్నవించడం జరిగిందని కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వ తప్పిదం వల్ల ఆ కార్యక్రమం ఆగిపోయిందని ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కలెక్టర్ డా.ఏ సిరి మాట్లాడుతూ ప్రతి ఏడాది పూర్ణిమ రోజున వాల్మీకి జయంతోత్సవం జరుపుకుంటున్నామన్నారు. వాల్మీకి రచించిన రామాయణం భారతీయ సంస్కృతి, సాహిత్యం, ధర్మం, మానవత్వ విలువలతో కూడుకుని ఉంటుందన్నారు. మానవ సంబంధాలు, సాంఘీక విలువలు వారి రచనల ద్వారా వ్యక్తం చేశారని కలెక్టర్ తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత మాట్లాడుతూ వాల్మీకి మహర్షిగా పరివర్తన చెంది రామాయణాన్ని రచించి ఆదికవిగా పేరుగాంచారన్నారు. ఆదోని, గుంతకల్లు ఎమ్మెల్యేలు పార్థ సారథి, గుమ్మనూరు జయరాంలు మాట్లాడుతూ వాల్మీకులు చదువుకుంటే భవిష్యత్తు బాగుంటుందని పిల్లల్ని బాగా చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, ఆర్టీసి రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, కురువ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ దేవేంద్రప్ప, బొందిల్ల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి, బిసి సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ చంద్రశేఖర్‌రాజు, బిసి సంక్షేమ అధికారి ప్రసూన తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్


మాట్లాడుతున్న మంత్రి సవిత


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బిటి నాయుడు

## వాల్మీకి రామాయణం ఆదర్శ కుటుంబ జీవనానికి మార్గనిర్దేశం

(మొదటి పేజి తరువాయి)

విలువలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం కేవలం ఒక ఇతిహాస కథ మాత్రమే కాకుండా జీవన విధానానికి మార్గనిర్దేశం చేసే సాహిత్య కావ్యమన్నారు. నారద మహర్షి సూచనలతో అడవిలో నివశిస్తూ వాల్మీకి మహర్షి 24 వేల శ్లోకాలతో రామాయణాన్ని రచించారని ఆయన రచనలో ప్రతిఫలించిన ధర్మం, నైతికత, సత్యం, న్యాయం వంటి విలువలు సమాజ నిర్మాణానికి పునాది వేశాయని వివరించారు. యువత వాల్మీకి మహర్షి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని కృషి, పట్టుదలతో తమ లక్ష్యాలను సాధించాలని మంత్రి పిలుపునిచ్చారు. వాల్మీకి సంఘాల నాయకులు బోయరామకృష్ణ, గోవిందు, కాశన్న వెంకటేశ్వర్లు, గుర్రప్ప, లాలు తదితరులు వాల్మీకి మహర్షి సమాజానికి అందించిన విలువల గురించి వివరించారు.

# నగర ప్రగతే మా ధ్యేయం

(మొదటి పేజి తరువాయి)

పనులు, 8వ వార్డులో పెద్దపడకాన మైదానం వద్ద మహిళల కమ్యూనిటీ టాయిలెట్, మోతియా హైస్కూల్ వెనుకభాగంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే 17వ వార్డు జోహరాపురంలో సీసీ రోడ్ల నిర్మాణం, 18వ వార్డులో పబ్లిక్ టాయిలెట్ పునర్నిర్మాణం, 24, 25వ వార్డులకు సంబంధించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య సర్కిల్ పునరుద్ధరణతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో డివైడర్లకు పెయింటింగ్ పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలోని ప్రతి వార్డులో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, దశాబ్దాలుగా ఉన్న ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్ నిజాయితీగా, కఠినంగా పనిచేస్తున్నారని, దీన్ని ఓర్వలేక కొందరు పనిగట్టుకుని పత్రికల్లో వార్తలు రాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని, బాగా పనిచేస్తే ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు.నగరాన్ని స్మార్ట్ సిటిగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను పిపిపి పద్ధతిలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామన్నారు. పట్టాల పంపిణీలో అనేక నిబంధనలు సడలించి, వేలాది కుటుంబాలకు ప్రయోజనం కలిగించామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

## వాల్మీకి భవన్ నిర్మాణం కోసం రూ.1 కోటి విరాళం

(మొదటి పేజి తరువాయి)

ఉందని చెప్పారు. ప్రస్తుతం డబల్ ఇంజన్ సర్కార్ ఉన్నందున ముఖ్యమంత్రి కృషి ఫలించి, సానుకూల ఫలితాలు వస్తాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. వాల్మీకి భవన నిర్మాణానికి తన వంతుగా అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. కాపు భవన్ , బీసీ భవన్‌ల నిర్మాణానికి కోటి రూపాయల చొప్పున విరాళం ప్రకటించానని గుర్తు చేశారు. అదే విధంగా వాల్మీకి భవన్ కు ఒక కోటి రూపాయలు విరాళంగా ఇస్తానని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు పదివేల కోట్ల రూపాయలతో పెట్టుబడులు పెట్టడానికి పరిశ్రమలు వస్తున్నాయని, కావున యువత నిరాశ చెందకుండా మంచి శిక్షణ పొంది అక్కడ వచ్చే పరిశ్రమలలో ఉద్యోగాలు సాధించాలని విజ్ఞప్తి చేశారు. వాల్మీకి యువత ఉన్నత విద్య అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించాలని ఆయన చెప్పారు.

# శ్రీశైలం ఆరు గేట్లు ఎత్తివేత

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారి డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు చేరుకుంది.మరోవైపు ఎగువ పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో మంగళవారం డ్యాం 6 గేట్ల ద్వారా నాగార్జునసాగర్కు నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. సోమవారం ఒక్క గేటు ద్వారా నీటి విడుదల ప్రారంభించిన అధికారులు వరద ప్రవాహం పెరుగుతుండటంతో మరో 5 గేట్లను ఎత్తి మొత్తం 6 గేట్ల ద్వారా 1,68,174 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.ఈ ఏడాది ఎనిమిదోసారి డ్యాం గేట్లు తెరుచుకోవడం విశేషం. సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల,సుంకేసుల హంద్రీ ప్రాజెక్టుల ద్వారా 1,23,810 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైలం జలాశయానికి చేరుతోంది.విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 65,640 క్యూసెక్కులు,6 గేట్ల ద్వారా 1,68,174 మొత్తంగా 2,33,814 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్ కు విడుదల చేశారు.కాగా జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 5 వేల క్యూసెక్కులు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 642 క్యూసెక్కులు,హెచ్ఎన్ఎస్ ఎస్ కు2,830 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.నీటి ఆవిరి రూపంలో 72 క్యూసెక్కుల నీరు ఆవిరైంది.అలాగే గడిచి 24 గంటల వ్యవధిలో కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 28,517 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 14.350 మిలియన్ యూనిట్లు,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 39,500 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 17.107 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.విద్యుత్ ఉత్పత్తి అనంతరం ఆ నీరు నాగార్జునసాగర్కు విడుదలైంది. ప్రస్తుతం డ్యామ్ నీటిమట్టం 884.90 అడుగులు..నీటి నిల్వ సామర్థ్యం 215.3263 టీఎంసీల నీటి నిల్వలు నమోదయ్యాయి.వరద ప్రవాహం పెరిగితే మరో రెండు గేట్లను ఎత్తివేస్తామని,ప్రవాహం తగ్గితే రెండు గేట్లను మూసివేస్తామని అధికారులు తెలిపారు.

## ఈనెల 16న శ్రీశైలానికి ప్రధాని రాక

(మొదటి పేజి తరువాయి)

వరమని అన్నారు.ప్రధాని మల్లన్న దర్శనంతోపాటు శివాజీ స్ఫూర్తి కేంద్రం సందర్శన శివాజీ ధ్యాన కేంద్రాన్ని సందర్శిస్తారని అన్నారు. అనంతరం శ్రీశైలం నుంచి కర్నూలు వెళ్తారని అక్కడ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోదీ పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికార యంత్రాంగం అంతా ఏర్పాట్లలో నిమగ్నమై పోయారని పేర్కొన్నారు.శ్రీశైలం క్షేత్ర అభివృద్ధికి గతంలో ప్రసాదం స్కీం కింద 49 కోట్లు మంజూరు చేసిందని అన్నారు.మోదీ ఆధ్వర్యంలో శ్రీశైలం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## గ్రామస్థాయిలో భూ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** పిజిఆర్ఎస్ దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని అధికారులకు తహశీల్దార్ వెంకటలక్ష్మి సూచించారు. అందులో భాగంగా మంగళవారం కంబదహాల్ గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పెండింగ్ పిజిఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించారు.వాటి పరిష్కారంలో జాప్యం పై ఆరాతీశారు.గ్రామ సర్వే నంబర్ 279,121,171,22,12 -1ఏ లలో భూ వ్యత్యాసం,రెండుకోట్ల ఖాతా,జాయింట్ ఎల్పిఎం సమస్యలను పరిష్కరించాలని పిజిఆర్ఎస్ లో గ్రామానికి చెందిన కురువ వరలక్ష్మి, మల్దకల్,కురువ బుడ్డన్న, కురువ లక్ష్మికాంత, హరిజన ఆనందం,రామచంద్ర లు దరఖాస్తులు విన్నవించుకున్న సందర్భంలో వాటి పరిష్కారంలో భాగంగా దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారంలో గ్రామ సర్వేయర్ నిర్లక్ష్యం విడాలని,ప్రజలకు బాధ్యతయుతంగా పని చేయాలనీ సూచించారు.ప్రజాసమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని అందుకు గ్రామస్థాయి అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. బాధితులతో మాట్లాడిన తహశీల్దార్ సమస్యల పరిష్కారంలో వాస్తవలను పరిశీలించారు. అనంతరం సమస్యలను పరిష్కరిస్తామని అర్జీదారులకు హామీ ఇచ్చారు. గ్రామ సర్వేయర్ ప్రజాల పట్ల బాధ్యత రహితంగా ప్రవర్తిస్తున్నారని, ఎవరికీ అందుబాటులోకి రాడన్ని, నెలలు తరబడిన సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చూపుతున్నాడని గ్రామస్థులు తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు.ప్రజల పట్ల బాధ్యత రహితంగా అమర్యదగా ప్రవర్తించి సమస్యల పరిష్కారంలో జాప్యంచేస్తే చర్యలు తప్పవని తహశీల్దార్ వెంకటలక్ష్మి,ఆర్ఐ తరుణ్, మండల సర్వేయర్ నాగభూషణం,వీరోఓ శేఖర్, గ్రామ సర్వేయర్లు పేర్కొన్నారు.



శ్రీశైలంలో పోలీస్ ఉన్నతాధికారుల

# సమావేశం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలంలో 16న ప్రధాని మోదీ పర్యటించనున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లపై శ్రీశైలంలో పోలీసు ఉన్నతాధికారులు సమావేశమయ్యారు.ఐజీ ఆర్కె రవికృష్ణ ఆధ్వర్యంలో దేవస్థానం పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో సమావేశమై పలు అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో కర్నూల్ డీఐజీ కోయ ప్రవీణ్,గ్రేహౌండ్స్ డీఐజీ బాపూజీ, నంద్యాల ఎస్పీ సునీల్ షెరన్, ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, అదిరాజ్ సింగ్ రాణా,అశోక్ కుమార్, సిఐడి ఎస్పి శ్రీధర్ రావు,ఏఎస్పీ యుగంధర్ బాబు, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్,శ్రీశైలం సిఐ ప్రసాదరావు తదితరులు ఉన్నారు.అనంతరం సున్నిపెంట హెలీప్యాడ్ గ్రౌండ్ను పరిశీలించారు.

## ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**బనగానపల్లె రూరల్ మేజర్, న్యూస్ః** ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు వాటిని కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. మంగళవారంనాడు మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో మొక్కజొన్నలను రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పంటలను అమ్ముకోలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడా కార్పోరేట్ వ్యాపారులకు కోట్లాది రూపాయల రాయితీ ఇస్తున్నారని రైతులను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు కనీస పంటలు ఆరబోసుకోవడానికి కూడా లేక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం మొక్కజొన్న క్వింటాల్‌కు 2400 రూపాయలు మద్దతు ధర ప్రకటించిందే కానీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదన్నారు. రైతులందరూ ఐక్యమై ప్రభుత్వంపై వొత్తిడి తెచ్చి మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు సన్నితి గోపాల్, సంపంగి వ ద్దిరాజు, శేఖర్, రాజశేఖర్, కేశవరావు, నాగేంద్ర, సుబ్బరాయుడు, గోవిందు, నాగేంద్ర, విజేయుడు తదితరులు పాల్గొన్నారు.


మొక్కజొన్నను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

# సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు



మాట్లాడుతున్న జెడిఎ వరలక్ష్మి

**దేవనకొండ మేజర్ న్యూస్ :** రైతులు తమ పంట పొలాలకు సేంద్రియ ఎరువులు వాడటం వలన అధిక దిగుబడులు సాధించవచ్చని జెడిఎ వరలక్ష్మి,బనవాసి శాస్త్రవేత్త రాఘవేంద్ర చౌదరిలు అన్నారు.సోమవారం దేవనకొండ టర్నింగ్ నందు మారి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయాధికారిణి ఉషతో కలిసి రైతులకు పంటల సాగుకు సంబంధించి ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పంట పొలాలకు రసాయనిక ఎరువులు వాడటం వలన భూమితో పాటు పైరు కలుషితం అవుతుందన్నారు.ఆ పంటలు మన కుటుంబ సభ్యులు తినడం వలన అనేక రోగాల బారిన పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతారన్నారు.కాబట్టి రైతులు రసాయనిక ఎరువులు వాడకుండా వ్యవసాయ అధికారులు సూచించిన విధంగా కేవలం సేంద్రియ ఎరువులను మాత్రమే వాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా మండల అధికారులు సురేష్ బాబు,అక్బర్,నాగరాజు,ఎఇఒ రంగన్న,అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివి పాఠశాలకు వైకాపా నేతలు ఆర్థిక సహాయం



సమాయం అందిస్తున్న వైకాపా నాయకులు

**మంత్రాలయం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చిలకలడోన కస్తూరిబా విద్యాలయంలో మైకుసెట్ కొరకు మంత్రాలయం వైకాపా నాయకులు ఆర్థిక సహాయం అందించారు. మంగళవారం పాఠశాల సిబ్బందికి వైకాపా నాయకులు ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి , టిటిడి పాలక మండలి మాజి సభ్యులు వై. సీతారామిరెడ్డి ఆదేశాలతో మండల నాయకులు బీమిరెడ్డి, జనార్ధన్‌రెడ్డిలు రూ. 20 వేల రూపాయలను అందించారు. పాఠశాల ప్రిన్సిపల్ కోరిన మేరకు సమాయం అందించడం జరిగిందని వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బోల్తా పడిన ప్రైవేట్ బస్సు

**-సురక్షితంగా బయటపడిన ప్రయాణికులు**



బోల్తా పడిన బస్సు దృశ్యం

**ఎమ్మిగనూరుటౌన్,మేజర్‌న్యూస్ :** డ్రైవర్ అతివేగంతోనే ప్రైవేట్ బస్సు బోల్తా పడిన సంఘటన ఎమ్మిగనూరు మండలం సిరాలదొడ్డి గ్రామ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. హైదరాబాద్ నుండి ఆదోనికి వెళ్తున్న ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. ఇందులో ప్రయాణిసు_న్న దాదాపు 16 మందికి స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్ అతివేగంగా బస్సు నడపడమే ప్రమాదానికి కారణమని ప్రయాణికులు చెప్పారు. అనంతరం ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలు తమ గమ్య స్థానాలకు వెళ్లిపోయారు. పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కురువల అభివృద్ధి కోసం కృషి చేయాలి

**ః- మంత్రి సవితమ్మను కలిసిన జిల్లా కురువ సంఘం నాయకులు**

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ ః** కురువల అభివృద్ధి కోసం కృషి చేయాలని జిల్లా కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కె రంగస్వామి, మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలీలమ్మ,, ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయ, నాయకులు వెంకటేశ్వర్లు, తవుడు శ్రీనివాసులు, నాగన్న, అల్లూరు వెంకటేశ్వర్లు, పుల్లన్నలు మంత్రి సవితమ్మను కోరారు. మంగళవారం రాష్ట్ర మంత్రి సవితమ్మను జిల్లా కురువ సంఘం నాయకులు కలిసి శాలువా, పూలబొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు ఉచిత ఇన్సూరెన్స్, 90శాతం సబ్సిడీపై గొర్రెల, మేకల కొనుగోలుకు ఇవ్వాలని, రాష్ట్రంలోనే ప్రధాన దేవాలయాలైన తిరుపతి, అహోబిలం, విజయవాడ తదితర పట్టణాల్లో కనకదాసు భవనాలు నిర్మించాలని విన్నవించారు. ఇందుకు స్పందించిన మంత్రి పై విషయాలను సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కె మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీబీ ముక్త్ బారత్ అభియాన్



మాట్లాడుతున్న టీబీ పర్యవేక్షకుడు ఇమ్రాన్ బాషా

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ ః** మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబీ పర్యవేక్షకుడు ఇమ్రాన్ బాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గిపోవడం, పౌష్టికాహార లోపం ఉన్న వారికి టీబీ అవగాహన కార్యక్రమంలో భాగంగా నిక్షయ్ శిబిరాలు ఏర్పాటు చేసి జనభగిదారి విద్యార్థులు ప్రజలకు తెలియజేయాలన్నారు. టీబీ వ్యాధి ఉన్న వారికి మానసిక రుగ్మతను తీసివేయాలని, నిరుపేద టీబీ రోగులకు గ్రామస్థాయిలో దాతల సహకారంతో ప్రతి నెల పౌష్టికాహారం అందచేయాలన్నారు. అనంతరం టీబీ చేయించిన వారితో అనుభవాలను పంచుకున్నారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు పసిబున్నిసా, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిన్నిత, ఆశావర్కర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముడి ఆదర్శ జీవితం తెరకెక్కించిన మహర్షి.. వాల్మీకి

**★ఘనంగా వాల్మీకి జయంతి వేడుకల్లో .. బుట్టా**

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** శ్రీరామచంద్రుని ఆదర్శ జీవితాన్ని ముందే తెరకు ఎక్కించిన మహర్షి వాల్మీకి.. అయన చూపిన అడుగు జాడలు సత్యం, దర్మ, న్యాయం అనే మూడు పాదాలపై నేటి సమాజం నడవాలని కోరుతున్నానని ఎమ్మిగనూరు వైకాపా ఇంచార్జ్ బుట్టారేణుక పేర్కొన్నారు. మంగళవారం వాల్మీకి జయంతి సందర్భంగా పార్టీ కార్యలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అక్కడ నుండి పార్టీ శ్రేణులతో కలిసి పెద్దెత్తున ర్యాలితో వాల్మీకి విగ్రహం చేరుకుని గజమాల వేసి మహర్షికి పూజలు చేపట్టారు. ఈసందర్భంగా వాల్మీకి వంశంలో పుట్టిన వారిని మన పక్క రాష్ట్రాలతో పాటు



వాల్మీకి జయంతి వేడుకల్లో బుట్టా దంపతులు

రాష్ట్రంలో కొద్ది ప్రాంతాల్లో వాల్మీకులు (బోయ ) ఎస్‌టిలుగా గుర్తింపు పొందారని అయితే రాయలసీమ ప్రాంతంలో మాత్ర ం బిసిలుగా కొనసాగుతున్న నేపద్యంలో ప్రభుత్వాలు వాల్మీకులను ఎస్‌టిలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ కార్యలయం ముందు అన్నదాన కార్యక్రమం చేపట్టారు బుట్టా దంపతులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు , నాయకులు పాల్గొన్నారు.



వాల్మీకి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎర్రకోట

**వాల్మీకిజయంతివేడుకల్లో..ఎర్రకోట :** వాల్మీకి జయంతి వేడుకల్లో రాష్ట్ర వైకాపా కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి పాల్గొని వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి పూజలు చేపట్టారు. ఈకార్యక్రమంలో గడ్డం నారాయణరెడ్డి, కోటేకల్ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జీవితం అనన్యమైనది ః కోట్ల హర్ష



వాల్మీకి విగ్రహానికి పూజలు చేస్తున్న వైసిపి నాయకులు

**కోడుమూరు, మేజర్‌న్యూస్ ః** పాప పుణ్యాలను శుద్ధి చేసుకుని, మానవజాతికి ప్రథమ కావ్యమైన రామాయణాన్ని అందించిన మహర్షి వాల్మీకి జీవితం అనన్యమైనదని కుడా మాజీ చైర్మన్, కోడుమూరు వైసిపి సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వాల్మీకి జయంతి సందర్భంగా వైసిపి కోడుమూరు ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్‌తో కలిసి పట్టణంలోని పెద్దబోయ వీధిలో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు మహర్షి వాల్మీకి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. మహాకావ్య సృష్టికర్త వాల్మీకి ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి అడవిలో పెరిగి సప్తరుషుల బోధనల ద్వారా మహర్షిగా మారాడన్నారు.కర్నూలు, కోడుమూరు నియోజకవర్గాల అబ్జర్వర్‌లు హర్షవర్ధన్ రెడ్డి, జడ్పిటిసి రఘునాథ్ రెడ్డి, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, కోడుమూరు మండల కన్వినర్ రమేష్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాముడు,రవి కుమార్‌రెడ్డి, వాలంటరీ విభాగం జిల్లా కార్యదర్శి తేనేశ్వర్‌రెడ్డి, వార్డు మెంబర్స్ విష్ణుదాస్, హనుమంతు,లింగన్న,గిడ్డయ్య పాల్గొన్నారు.

**వాల్మీకి జయంతిలో పాల్గొన్న పలువురు నాయకులు ః** పట్టణంలో జరిగిన వాల్మీకి జయంతికి పలువురు నాయకులు హాజరయ్యారు. జనసేన నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాయర్‌ప్రభాకర్, కోడుమూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఎల్లప్ప నాయుడు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులుతాగూర్‌కృష్ణయ్య,డా. షాకీర్, జయన్న, నాయకులు బలరాం పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలకు సొంత ఆదాయ వనరులపై శిక్షణ ప్రారంభం

**పాములపాడు మేజర్ న్యూస్ :** ప్రతి గ్రామ పంచాయతీలో సొంత ఆదయ వనరులపై శిక్షణ కార్యక్రమం రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీల సొంత ఆదాయ వనరులపై సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం చేపట్టారు.ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ పంచాయతీలకు సొంత ఆదాయ వనరులను సృష్టించే మార్గాలపై అవగాహన కల్పించి గ్రామ స్థాయిలో నిధుల సేకరణ, పన్నులు, ఫీజులు, మరియు స్థానిక వనరుల వినియోగంపై శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# వన్నె తగ్గని విలువైన మణి వాల్మీకి మహర్షి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**

దైవానుగ్రహం ఉంటే పామరుడైనా రాముని కథ వ్రాయగలిగేటువంటి పండితుడౌతాడని వాల్మీకి కథ మనకు తెలియజేస్తుందని బీజేపి మండల అధ్యక్షులు కేబి.దామోదర్‌నాయుడు అన్నారు. వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో తొప్పెల శ్రీనివాసులు, బంగి నాగరాజు, పెద్దపూడిళ్ళ కేశవులు, బాలరంగయ్య, పుల్లెం వెంకటేష్, పరంగి వెంకటేష్, హమాలి యూనియన్ సభ్యుడు శ్రీనివాసులు, రంగనాయకులు, లక్ష్మినారాయణ, హనుమప్పలు పాల్గొన్నారు.



# 30టన్నుల రేషన్‌బియ్యం పట్టివేత

**రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న లారీని పట్టుకున్న సివిల్ సప్లై అధికారులు**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** మండలంలోని జలదుర్గం పోలీసుస్టేషన్ పరిధిలోని చిగురుమాను వద్ద సోమవారం రాత్రి అక్రమంగా 35 టన్నుల రేషన్ బియ్యాన్ని లారీలో అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారులు డిఎస్‌ఓ రవిబాబు ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటి తహశిల్దార్లు శేఖర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డిలు దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారు. ఈ లారీ బేతంచెర్లకు చెందిన గుర్తించినట్లు సమాచారం. బనగానపల్లెకు చెందిన ఓ బియ్యం వ్యాపారిది రేషన్ బియ్యం అని సమాచారం. అనంతరం స్వాధీనం చేసుకున్న లారీని డోన్ సివిల్ సప్లై గోడౌన్‌కు తరలించినట్లు సమాచారం. అక్రమరేషన్ బియ్యాన్ని బనగానపల్లె నుండి కర్ణాటకకు తరలిపోతుండగా పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం విలువ దాదాపు రూ. 7లక్షలు ఉండొచ్చని సమాచారం.

# అక్రమ కర్ణాటక మద్యం పట్టివేత

**– 480ప్యాకెట్లు స్వాధీనం – అక్రమ కర్ణాటకపై ప్రత్యేక దృష్టి**



**కోసిగి మేజర్ న్యూస్:** అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న వాటిని పట్టుకొని స్వాదీనం చేసుకున్నట్లు ఎక్సైంజ్ సిఐ భార్గవరెడ్డి తెలిపారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా డిప్యూటి కమీషనర్ ఎక్సైంజ్ అధికారి శ్రీదేవి, జిల్లా సూపరిడెంటెంట్ సుదీర్‌బాబు ఆధ్వర్యంలో అక్రమ కర్ణాటక మద్యంపై దాడులు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో కౌతాళం మండలం కరిణి గ్రామానికి చెందిన హరిజన హుసేని అనే వ్యక్తి బజాజ్ ప్లాటినా స్కూటర్‌పై 480 90ఎంఎల్ వర్జినల్‌చాయిస్ విస్కీ తరలి స్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేశామన్నారు. అగసనూరు, కందుకూరు గ్రామాల మధ్యలో శ్రీరామలింగేశ్వస్వామి గుడిదగ్గర తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. మద్యంబాటిళ్ళను, స్కూటర్‌ను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని అమ్మినా.. తరలిస్తున్నట్లు సమచారం అందితే వారిని వదిలే ప్రసక్తిలేదని సిఐ భార్గవరెడ్డితెలిపారు.హెడ్ కానిస్టేబుల్ కిశోర్‌కుమార్,కానిస్టేబుళ్ళు మునిరంగుడు,భరత్, రవికుమార్, తిక్కయ్య ఉన్నారు.



# ఇండియన్ పాలిటి పౌరసత్వం

**పౌరసత్వం :**

- పౌరసత్వం అనే పదం ఆంగ్లభాషలోని Citizenship అనే పదానికి అనువాదం .
- 'Citizenship" అనే పదం లాటిన్ భాషలోని "సివిస్" మరియు "సివిటాస్" అనే పదాల నుండి ఆవిర్భవించింది. సివిస్ అనగా పౌరులు, సివిటాస్ అనగా నగరం అని అర్థం
- భారత రాజ్యాంగంలోని రెండవ భాగంలో 5 నుండి 11 వరకు గల ప్రకరణలు దీనిని గురించి వివరిస్తాయి. మన భారత దేశములో ఏకపౌరసత్వ విధానం అమలులో ఉంది. ఈ విధానాన్ని మనం బ్రిటన్ నుండి గ్రహించాము.
- పౌరసత్వం అనే అంశం కేంద్ర జాబితాలో ఉంది.
- వాస్తవానికి, పౌరసత్వ చట్టం (1955) కూడా కామన్వెల్త్ పౌరసత్వాన్ని అందించింది. కానీ, ఈ నిబంధనను పౌరసత్వ (సవరణ) చట్టం, 2003 రద్దు చేసింది.
- 1955 నాటి పౌరసత్వ చట్టం పౌరసత్వం పొందటానికి ఐదు మార్గాలను నిర్దేశిస్తుంది, అవి జననం, సంతతి, నమోదు, సహజత్వం మరియు భూభాగాన్ని చేర్చడం.

**పౌరసత్వాన్ని పొందే పద్ధతులు :**

**1. పుట్టుకతో పౌరసత్వం :**

- జనవరి 26,1950న లేదా తరువాత, కానీ జూలై 1,1987 కి ముందు భారతదేశంలో జన్మించిన వ్యక్తి తన తల్లిదండ్రుల జాతీయతతో సంబంధం లేకుండా పుట్టుకతో భారత పౌరుడిగా ఉంటాడు.
- జూలై 1,1987 న లేదా తరువాత భారతదేశంలో జన్మించిన వ్యక్తి తన తల్లిదండ్రులలో ఒకరు పుట్టిన సమయంలో భారత పౌరులైతే మాత్రమే భారత పౌరుడిగా పరిగణించబడతారు.
- ఇంకా, డిసెంబర్ 3,2004 న లేదా తరువాత భారతదేశంలో జన్మించిన వారి తల్లిదండ్రులు ఇద్దరూ భారత పౌరులు లేదా వారి తల్లిదండ్రులలో ఒకరు భారత పౌరుడు మరియు మరొకరు వారి పుట్టిన సమయంలో అక్రమ వలసదారు కాకపోతే మాత్రమే భారత పౌరులుగా పరిగణించబడతారు.

**2. వారసత్వంతో పౌరసత్వం :**

- జనవరి 26,1950 న లేదా తరువాత భారతదేశం వెలుపల జన్మించిన వ్యక్తి, కానీ డిసెంబర్ 10,1992 కి ముందు, అతని తండ్రి పుట్టిన సమయంలో భారత పౌరుడు అయితే, సంతతికి చెందిన భారత పౌరుడు.
- 1992 డిసెంబర్ 10న లేదా ఆ తరువాత భారత దేశం వెలుపల జన్మించిన వ్యక్తి, అతని తల్లిదండ్రులలో ఎవరైనా అతను పుట్టిన సమయంలో భారత పౌరులైతే, భారత పౌరుడిగా పరిగణించబడతారు.

**3. నమోదు ద్వారా పౌరసత్వం :**

- కేంద్ర ప్రభుత్వం, ఒక దరఖాస్తుపై, ఈ క్రింది వర్గాలలో దేనికైనా చెందిన వ్యక్తిని (అక్రమ వలస దారుడు కాని వ్యక్తి) భారత పౌరుడిగా నమోదు చేసుకోవచ్చు,
- అవి: (1) రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేయడానికి ముందు 7 సంవత్సరాలు భారతదేశంలో సాధారణంగా నివసించే భారతీయ సంతతికి చెందిన వ్యక్తి (2) అవిభక్త భారతదేశం వెలుపల ఏ దేశంలోనైనా లేదా ప్రదేశంలో సాధారణంగా నివసించే భారతీయ సంతతికి చెందిన వ్యక్తి(3) భారత పౌరుడిని వివాహం చేసుకుని, రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేయడానికి ముందు ఏడు సంవత్సరాలు భారతదేశంలో సాధారణంగా నివసించిన వ్యక్తి (4) భారత పౌరులుగా ఉన్న వ్యక్తుల మైనర్ పిల్లలు (5) పూర్తి వయస్సు మరియు సామర్థ్యం ఉన్న వ్యక్తి, అతని తల్లిదండ్రులు భారత పౌరులుగా నమోదు చేయబడ్డారు(6) పూర్తి వయస్సు మరియు సామర్థ్యం ఉన్న వ్యక్తి, లేదా అతని తల్లిదండ్రులలో ఒకరు, ఇంతకు ముందు స్వతంత్ర భారత పౌరుడు, మరియు సాధారణంగా భారతదేశంలో నివసించే వ్యక్తి, రిజిస్ట్రేషన్ కోసం వెంటనే పన్నెండు నెలల సామర్థ్యం




గల వ్యక్తి .

**4. సహజికృత పౌరసత్వం :**

- భారత ప్రభుత్వం రూపొందించిన చట్టాలకు లోబడి నిర్ణీత అర్హతలు కలిగి దరఖాస్తు చేసుకున్న విదేశీయులకు భారత పౌరసత్వం కల్పించబడుతుంది .అయితే ఈ క్రింది అర్హతలు కలిగి ఉండాలి .

(1)దరఖాస్తు సమర్పించే తేదికి ముందు 12నెలల నుండి భారత దేశములో నివసించి ఉండాలి, లేదా భారత ప్రభుత్వ సేవలలో ఉండాలి, ఈ రెండు కలిపి కూడా ఉండవచ్చు .

(2) పైన పేర్కొన్న 12 నెలల ముందు కాలంలో గడిచిన 14 సంవత్సరాలలో కనీసం 11 సంవత్సరాల పాటు భారత దేశములో నివసించి ఉండాలి లేదా భారత ప్రభుత్వ సేవలలో ఉండాలి.

(3) రాజ్యాంగం లోని 8 వ షెడ్యుల్ లోని ఏదైనా ఒక భాషలో ప్రావీణ్యం కలిగి ఉండాలి .

(4) మంచి ప్రవర్తన కలిగి ఉండాలి

**5. భారత దేశం చేసుకున్న భూభాగాల ద్వారా పౌరసత్వం**

- 1950 జనవరి 26 తర్వాత ఏదైనా కొత్త భూభాగం భారత దేశములో విలినమైనపుడు అ భూభాగంలోని ప్రజలకు భారత పౌరసత్వం లభిస్తుంది . ఉదాహరణ పాండిచ్చేరి, గోవా భారత్ లో చేరడం.

**పౌరసత్వం కోల్పోవడం**

- పౌరసత్వ చట్టం (1955) చట్టం కింద లేదా రాజ్యాంగం ప్రకారం అంతకుముందు పొందిన పౌరసత్వాన్ని కోల్పోవడానికి మూడు మార్గాలను నిర్దేశిస్తుంది, అవి త్యాగం, రద్దు మరియు లేమి.

**1. త్యాగం ద్వారా**

- పూర్తి వయస్సు, సామర్థ్యం కలిగిన భారత పౌరుడు ఎవరైనా తన భారత పౌరసత్వాన్ని త్యజిస్తున్నట్లు ప్రకటించవచ్చు. ఆ ప్రకటనను నమోదు చేసిన తర్వాత, ఆ వ్యక్తి భారత పౌరుడిగా ఉండటం ఆగి పోతుంది. అయితే, భారతదేశం నిమగ్నమైన యుద్ధ సమయంలో అటువంటి ప్రకటన చేస్తే, దాని నమోదును కేంద్ర ప్రభుత్వం నిలిపివేస్తుంది.
- ఒక వ్యక్తి తన భారతీయ పౌరసత్వాన్ని త్యజించి నప్పుడు, ఆ వ్యక్తి యొక్క మైనర్ బిడ్డ కూడా భారత పౌరసత్వాన్ని కోల్పోతాడు. అయితే, అటువంటి పిల్ల వాడు పద్దెనిమిది సంవత్సరాల వయస్సు వచ్చిన ప్పుడు, భారత పౌరసత్వాన్ని తిరిగి పొందవచ్చు.

**2. ముగింపు లేదా తొలగించుట ద్వారా..**

- ఒక భారతీయ పౌరుడు స్వచ్ఛందంగా (ఉద్దేశ పూర్వకంగా, తెలిసి, ఒత్తిడి, అనవసరమైన ప్రభావం లేదా బలవంతం లేకుండా) మరొక దేశం యొక్క పౌరసత్వాన్ని పొందినప్పుడు, అతని భారతీయ పౌరసత్వం స్వయంచాలకంగా రద్దు చేయబడుతుంది. అయితే, భారతదేశం నిమగ్నమైన యుద్ధ సమయంలో ఈ నిబంధన వర్తించదు.

**3.బలవంతంగా రద్దు చేయడం :**

- కేంద్ర ప్రభుత్వం భారత పౌరసత్వాన్ని తప్పనిసరిగా రద్దు చేస్తుంది, ఒకవేళ (1) పౌరుడు మోసం ద్వారా పౌరసత్వం పొందటం (2) పౌరుడు భారత రాజ్యాంగానికి విధేయత చూపకపోవటం, (3) పౌరుడు యుద్ధ సమయంలో శత్రువుతో చట్టవిరుద్ధంగా వ్యాపారంయటం, లేదా కమ్యూనికేట్ చేయటం (4) పౌరుడు, నమోదు లేదా పౌరసత్వం పొందిన ఐదు సంవత్సరాలలోపు, ఏ దేశంలోనైనా రెండు సంవత్సరాలు ఖైదు చేయబడటం మరియు (5) పౌరుడు సాధారణంగా ఏడు సంవత్సరాలు నిరంతరం భారతదేశం వెలుపల నివసించటం.

**ఏక పౌరత్వం లక్షణం - భారత దేశం :**

- భారత రాజ్యాంగం సమాఖ్య అయినప్పటికీ, ద్వంద్వ రాజకీయ వ్యవస్థను (కేంద్రం మరియు రాష్ట్రాలు) కలిగినప్పటికీ, ఇది ఒకే పౌరసత్వాన్ని, అంటే భారత పౌరసత్వాన్ని మాత్రమే అందిస్తుంది.
- భారతదేశంలోని పౌరులు యూనియన్‌కు మాత్రమే విధేయత చూపాలి. ప్రత్యేక రాష్ట్ర పౌరసత్వం లేదు. మరోవైపు, యూఎస్ఏ, స్విట్జర్లాండ్ వంటి ఇతర సమాఖ్య రాష్ట్రాలు ద్వంద్వ పౌరసత్వ వ్యవస్థను స్వీకరించాయి.
- యూఎస్ఏలో, ప్రతి వ్యక్తి యూఎస్ఏ పౌరుడే కాదు, అతను ఏ రాష్ట్రానికి చెందినవాడో ఆ రాష్ట్రానికి చెందిన పౌరుడు కూడా. అందువల్ల, అతను రెండింటికీ విధేయత చూపుతాడు మరియు ద్వంద్వ హక్కులను పొందుతాడు-ఒకటి జాతీయ ప్రభుత్వం మరియు మరొకటి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రదానం చేయబడుతుంది.

**పౌరసత్వం గురించి వివరించే నిబంధనలు :**

- **ఆర్టికల్ 5:** రాజ్యాంగం ప్రారంభ సమయానికి భారత పౌరుడు ఎవరు, 26 జనవరి 1950 నాటికి భారత దేశంలో నివాసం (డొమిసైల్) కలిగి ఉండి,
  1. భారతదేశంలో పుట్టినవారు లేదా
  2. తల్లిదండ్రులలో ఒకరు భారతదేశంలో పుట్టినవారు లేదా 3. 26 జనవరి 1950కి ముందు కనీసం 5 సంవత్సరాలు భారతదేశంలో నివసించినవారు - పౌరులుగా పరిగణించబడతారు.
- **ఆర్టికల్ 6:** పాకిస్తాన్ నుండి భారతదేశానికి వలస వచ్చినవారి పౌరసత్వం.

⌘ 19 జూలై 1948కి ముందు వచ్చినవారు - పుట్టుక ఆధారంగా - నిరంతర నివాసం ఉండే పౌరులు.

⌘ 19 జూలై 1948 తర్వాత వచ్చినవారు - ప్రభుత్వ అధికారుల వద్ద నమోదు చేయించాలి.

⌘ ఉదాహరణ : డా. మన్మోహన్ సింగ్ ,L.K. అద్వానీ

**ఆర్టికల్ 7:** పాకిస్తాన్‌కు వలస వెళ్లినవారు భారత పౌరులు కారు.

- 1947 మార్చి 1 తర్వాత భారత దేశము నుండి పాకిస్తాన్ కి వలస వెళ్ళిన వారు భారతీయులుగా పరిగణించబడరు, కాని తిరిగి రిజిస్ట్రేషన్ ద్వారా భారత భూభాగం లోకి ప్రవేశిస్తే వారికి పౌరసత్వం లభిస్తుంది. కానీ తిరిగి శాశ్వత నివాసం కోసం అనుమతి తీసుకొని వచ్చి, నమోదు చేసుకుంటే - పౌరసత్వం తిరిగి పొందవచ్చు.

**ఆర్టికల్ 8:** విదేశాల్లో నివసిస్తున్న భారతీయ మూలం కలిగిన వారు, తల్లిదండ్రులు లేదా ముత్తాతలు భారత దేశంలో పుట్టి ఉంటే, భారత రాయబార కార్యాలయంలో నమోదు చేసుకొని పౌరులవుతారు.

**ఆర్టికల్ 9:** స్వచ్ఛందంగా విదేశీ పౌరసత్వం పొందిన వారు - భారత పౌరులు కారు.

**ఆర్టికల్ 10:** ఈ ఆర్టికల్స్ ప్రకారం పౌరులు పార్లమెంట్ చట్టం ప్రకారం పౌరసత్వాన్ని కొనసాగిస్తారు.

**ఆర్టికల్ 11:** పౌరసత్వం పొందడం లేదా కోల్పోవడం గురించి చట్టం చేయడానికి పార్లమెంట్‌కు అధికారం ఉంటుంది. ఇదే ఆధారంగా 1955 పౌరసత్వ చట్టం ఏర్పడింది.



సత్య ఇర్గదిండ్ల
SATYA SIR APP
9177323403

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# బోధనేతర కార్యక్రమాలు బహిష్కరణ

**ః- ఫ్యాప్టో "పోరుబాట" కార్యక్రమంలో ప్రకటించిన ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ**

**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ ప్రకటించింది. మంగళవారం "పోరుబాట" పేరుతో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బోధనేతర కార్యక్రమాలను, విద్యా శక్తి కార్యక్రమాన్ని బాయ్‌కాట్ చేస్తున్నట్లు ఫ్యాప్టో ప్రకటించింద. ఈ ధర్నా కార్యక్రమానికిఫ్యాప్టో చైర్మన్ ఎల్ సాయి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. విద్యారంగంలో బోధనేతర కార్యక్రమాలు విపరీతంగా పెరిగిపోవడం వలన చాలా ఇబ్బందిగా ఉందని, అలాగే పెండింగ్ బకాయిలు, 12వ పిఆర్‌సి ప్రకటించాలని, 30శాతం మధ్యంతర బృతి ప్రకటించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సరెండర్ లీవులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, 2003డిఎస్‌సి వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎస్ చిరంజీవి మాట్లాడుతూ బోధనేతర, విద్యా శక్తి కార్యక్రమాలను బాయ్‌కాట్ చేస్తున్నట్లు వేదికపై నుండి ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పక్షాన ప్రకటించారు. మండల పరిషత్, జిల్లా పరిషత్‌లలో పనిచేస్తూ చనిపోయిన ఉపాధ్యాయుల వారసులకు కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని, 1998 డిఎస్‌సిలో మిగిలిపోయిన వారికి పోస్టింగులు ఇవ్వాలని, 1998, 2008 డిఎస్‌సి వారిని రెగ్యులర్ చేయాలని, ఫ్యాప్టో నోటీస్ ఇచ్చిన 20 డిమాండ్లను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న 4డిఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. దొడ్డిదారి బదిలీలు చేయడం అసమంజసమని న్యాయబద్ధమైన కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడవడమేనని అన్నారు. హైస్కూల్ ప్లస్‌లో ఉపాధ్యాయుల నియామకం చేపట్టి హైస్కూల్ ప్లస్‌లను బలోపేతం చేయాలన్నారు. గురుకులాలకు, రెసిరెన్షియల్ స్కూళ్లకు, సొసైటీలకు 62ఏళ్లకు పదవి విరమణ వయసు పెంచాలని డిమాండ్ చేశారు.

# గ్రామాలలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**వాల్మీకి మహర్షికి ప్రత్యేక పూజలు**




**తుగ్గలి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తుగ్గలి లో ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహానికి మంగళవారం వాల్మీకి సంఘం నాయకులు రంగస్వామి ముక్కెళ్ల నాగప్ప లోకేషు కుటుంబ సభ్యులు ప్రత్యేక కార్యక్రమం పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి విగ్రహానికి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు వాల్మీకి మహర్షి సంస్కృత సాహిత్యంలో సంస్కృతి సాహిత్యంలో పేరెన్ని కాగల కవి ఈయన రామాయణాన్ని ఆరు కాండాలతో విభజించి రచించారని వారు తెలిపారు అదేవిధంగా జొన్నగిరి కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు తదితరులు కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి పాటుపడాలి



మంత్రి ఫరూక్‌ను కలిసిన డాక్టర్ సింధుశ్రీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలో ప్రముఖ శైవ పుణ్యక్షేత్రమైన శ్రీశైల శ్రీభ్రమరాంభిక మల్లికార్జున స్వామి క్షేత్ర అభివృద్ధికి కృషి చేయాలని శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యురాలు ఎన్నికైన డాక్టర్ సింధుశ్రీని మంత్రి ఫరూక్ కోరారు. మంగళవారం బోర్డు సభ్యులు సింధుశ్రీ కుటుంబ సభ్యులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా పట్టణంలోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యురాలిగా ఎన్నికైన సింధుశ్రీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నంద్యాల నియోజకవర్గం నుంచి అవకాశం కల్పించినందుకు కూటమి ప్రభుత్వం, రాష్ట్ర మంత్రి ఫరూక్‌కు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పవిత్ర శ్రీశైల దేవస్థానం ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా అపారమైన ప్రాధాన్యత కలిగిన పవిత్ర స్థలమని అటువంటి గొప్ప ప్రాశస్త్యం కలిగిన దేవస్థాన సమగ్రాభివృద్ధి, యాత్రికుల సౌకర్యాలు, భక్తులకు అందించే సేవల మెరుగుదల దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సభ్యురాలిగా ఎన్నికైన డాక్టర్ సింధుశ్రీ సేవలు ప్రజాహితానికి, మహిళా సాధికారతకు తోడ్పడడమే కాకుండా, శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి దోహం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ అనిల్, డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యర్రగుంట్ల గ్రామానికి పరిపాలించే అధికారి లేదు..

**– విద్యుత్ వెలుగులు ఇచ్చే లైన్‌మెన్ లేదు – ఇద్దరు ఇన్‌ఛార్జీలే**



మండల ప్రజా పరిషత్ కార్యాలయం

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** శిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామానికి గ్రామ పంచాయతీ అధికారి లేక ఇన్‌చార్జీ పాలనే సుమారు 6 నెలల నుంచి కొనసాగుతుంది. ఈ ఇన్‌చార్జీ పాలన చేసే అధికారి అదనపు బాధ్యతలతో, భారంతో పరిపాలన తీవ్రంగా బరువెక్కిపోయింది. ఈ పరిపాలన అధికారి శిరివెళ్ల గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిగా, ఆళ్లగడ్డకు ఈఓపిఆర్‌డిగా, యర్రగుంట్ల గ్రామానికి ఇన్‌చార్జీ పరిపాలన అధికారిగా పని చేస్తున్నారు. ఈ అధికారికి అదనపు బాధ్యతలు తగ్గించి యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీకి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమిస్తే గ్రామాభివృద్ధి కుంటు పడకు ండా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. అలాగే యర్రగుంట్ల గ్రామానికి విద్యుత్ లైన్‌మెన్ లేక సుమారు 8 నెలల నుంచి సంవత్సరం కావస్తుంది. విద్యుత్ లైన్‌మెన్ ఇన్‌చార్జీగా ఉండటంతో అభివృద్ధి కుంటు పడుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ ఇన్‌చార్జీల పరిపాలనను తప్పించి యర్రగుంట్ల గ్రామానికి లైన్‌మెన్, గ్రామ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# లోక సంక్షేమం కోసం పవిత్రోత్సవం



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన దిగువ అహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో మంగళవారం పవిత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. అహెూబిల మఠం 46వ పీఠాధిపతి స్వామి ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులు శ్రీ ప్రహ్లాద వరద స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు అర్చకులు మధుసూధన్ తదితరులు తిరుమంజనసేవ నిర్వహించారు. అనంతరం ద్వారా తోరణ పూజ నిర్వహించారు. ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా పవిత్రాలతో అలంకరించి పీఠాధిపతి సమక్షంలో పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెూమగుండాలలో అర్చక బృందం హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ లోక సంక్షేమం కోసం పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.

# రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైన ఎస్ డి ఆర్ స్కూల్ విద్యార్థి ధర్మతేజా రెడ్డి




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎస్ డి ఆర్ స్కూల్ విద్యార్థి ధర్మతేజా రెడ్డి ఎంపికయ్యారు. ఈనెల ఆరవ తేదీ జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 17 స్కేటింగ్ విభాగంలో ఎస్‌డిఆర్ పాఠశాల విద్యార్థి స్కేటర్ ధర్మ తేజా రెడ్డి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినందుకు అభినందన సభ ఎస్‌డిఆర్‌పాఠశాలలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ శనివారపు కొండారెడ్డి మరియు ప్రిన్సిపాల్ నైమా వైస్ ప్రిన్సిపల్ ఆస్మా పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపరచి జిల్లాజట్టుకుఎంపికైఅయినటువంటి ధర్మతేజరెడ్డిని అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కొండారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో ఎల్లప్పుడూ క్రీడలకు ప్రోత్సహిస్తూ శారీరక మానసికంగా క్రీడాకారుల యొక్క అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని తమ పాఠశాలను వివిధ రకాలైన క్రీడలను ప్రోత్సహిస్తుంది ఉత్తమ ప్రతిభావంతులైన ఉపాధ్యాయులచే క్రీడా శిక్షణ ఇస్తూ క్రీడాకారుల నైపుణ్యానికి కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ధర్మతేజ రెడ్డి అండర్ 14 విభాగంలో స్కేటింగ్ ఉత్తమ ప్రతిభ కనపరిచి మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్‌డిఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ నైమా మాట్లాడుతూ ధర్మతేజారెడ్డి కాకినాడలో జరగబోవు 69వ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి స్కేటిగ్ పోటీలలో కర్నూలు జిల్లా జట్టు తరఫున పాల్గొంటారని తెలియజేశారు ధర్మతేజ రెడ్డిని ఉత్తమ క్రీడాకారునిగా తీర్చిదిద్దిన కోచ్ మహేష్ మరియు ముక్క మల్ల నవీన్ మహాలక్ష్మిలను అభినందించారు.

# వాల్మీకి స్మరణ..పూర్వజన్మ సుకృతం..!!

**-ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు..**

**-టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిసె ఆది కృష్ణమ్మ.**



సభలో మాట్లాడిన కృష్ణమ్మను సన్మానించిన నాయకులు

**ఆదోని మేజర్ న్యూస్ :** సృష్టి ఉన్నంత కాలం వాల్మీకి జీవితం స్ఫూర్తిని ఇస్తూనే ఉంటుంది. జ్ఞానం సముపార్జనకు పరిమితిలేదని నిరూపించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిసె ఆది కృష్ణమ్మ కొనియాడారు. మంగళవారం వాల్మీకి జయంతిని పురస్కరించుకొని కల్లుబావిలోని వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి, వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేడుకల్లో ఆమె మాట్లాడారు. ముందుగా సంస్కృతంలో ఆదికవి, పవిత్ర రామాయణ ఇతిహాస రచయిత, మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు అన్నారు. జ్ఞానం సముపార్జనకు పరిమితిలేదని నిరూపించిన మహనీయుడు వాల్మీకి మహర్షి. పరిస్థితుల ప్రభావం కారణంగా కిరాతకుడిగా వ్యవహరించినా తపస్సుతో మహనీయుడుగా మారి ప్రపంచానికే జ్ఞాన జ్యోతిని చూపించిన కారుణ్యమూర్తి ఆయన అన్నారు. మహర్షి వాల్మీకి జీవితం ఈ సృష్టి ఉన్నంత కాలం స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. ఆచంద్రతారార్కం నిలబడిపోయే మహర్షి వాల్మీకి కీర్తిప్రతిష్టల్ని ఆయన జయంతి సందర్భంగా స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతం' అంటూ కొనియాడారు ట్వీట్ చేశారు. నేటితరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిసి శ్రీరాములు, మురళి, కల్లుబావి మల్లికార్జున, సిపిఐ రాజు, సాదిక్ వల్లి, భరత్, విజయ్ చిట్టి తదితర వాల్మీకి పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వన్య ప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



మానవ హారంగా ఏర్పడి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** నల్లమల అడవిని రక్షించుకోవడం, అందులోని వన్య ప్రాణులను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సెక్షన్ ఆఫీసర్ విజయ్ వర్ధన్, బీట్ ఆఫీసర్ మద్దిలేటి స్వామిలు పేర్కొన్నారు. మంగళవారం గాజులపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన్య ప్రాణుల వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. విద్యార్థులతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మానవ హారంగా ఏర్పడి నినాదాలతో ప్రజలకు వన్య ప్రాణులపై అవగాహన కల్పించారు. ప్రచార పోస్టర్లను అతికించి అవగాహన కల్పించారు. వన్య ప్రాణులను వేటాడితో అందుకు పడే శిక్షలు కఠినమైనవని, ఆ శిక్షలు ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరించిన తెదేపా నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకుని స్థానిక ధర్నా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహాన్ని మంగళవారం ఎమ్మెల్సీ బిటీ నాయుడు, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరిలు ప్రారంభించారు. వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది బిసిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలు నిర్వహించడం, అలాగే నగరంలో వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



# అధికారం లేదని ఆందోళన వద్దు

**★వైకాపా శ్రేణులకు అండగా ఉంటాం.. మాజీ ఎమ్మెల్యే ★దళితులు ఎర్రకోటకు సన్మానం**



ఎర్రకోటను సన్మానిస్తున్న దళితులు

**ఎమ్మిగనూరు,మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** వైకాపా అధికారంలో లేదని ఎవరూ ఆందోళన చెంద వద్దు.. వైకాపా శ్రేణులకు అండగా ఎర్రకోట కులుంబం నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే ఎర్ర కోట చెన్నకేవరెడ్డి పేర్కోన్నారు. మంగళవారం తన స్వగృహంలో నందవరం దళిత సం ఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. వైకాపా రాష్ట్ర రైతు విభాగం ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి సమక్షంలో ఎర్రకోటను తన స్వగృహంలో కలిసి పూలమాలలు, బోకేలు అం దించి సన్మానం చేశారు. సన్మానం చేసిన వారిలో నందవరం జెడ్‌పిటిసి నిఖిల్ చక్రవర్తి, శాంతి రాజు, జాన్, సక్రప్ప, పౌలయ్య ఉన్నారు. ఈ సందర్భంగా ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో వైకాపా బలోపేతానికి కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. మీ సమస్యలు తీర్చడానికి స్థానికంగా అందుబాటులో ఉండటం జరుగుతుందని బరోసా ఇచ్చారు.వారికి గ్రామల్లో ఎదుర్కోంటున్న రాజకీయ కష్టాలను ఎర్రకో టకు దళిత నేతలు వివరించారు. అయితే అయన దానికి స్పందిస్తూ మా కార్యకర్తలకు ఎటు వంటి ఇబ్బందులు తలెత్తేలా ఎవరు చేసినా వారిని గుర్తుంచుకుని తగిన సమయంలో వారు ఎలాంటి ఇబ్బందులు పడాలో అలా ఇబ్బందులు పడక తప్పదన్నారు. నవంబర్ నెలలో నుండి తన రాజకీయ వారసుడుగా మనవడు ఎర్రకోట రాజీవ్‌రెడ్డి గ్రామాల్లో పర్యటించి వైకాపా నాయ కులకు, కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయాలపై దృష్టి సారిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అనూక్, అబ్రహాం, నాగరాజు, మాచాపురం, ఇబ్రహింపురం, సోమలగూడూరు, నందవరం, హాలహర్వి, నదికైరవాడి ఆనందరాజు, తదితరులు పాల్గోన్నారు.

## భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ః– మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు**



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** భారత ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ గవాయ్‌పై న దాడి చేసిన వారిని కఠినంగా శిక్షిం చాలని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ న్యాయ చరిత్రలో ఇలాం టి సంఘటన దురదృష్టకరమని ప్రధాన న్యాయమూర్తిపై చెప్పుతో దాడికి యత్నించడం తీవ్రంగా ఖండిస్తున్నామని, శాంతమూర్తి అయిన గవాయి అతనిపై ఎలాంటి క్రిమినల్ చర్యలు తీసుకోవ ద్దని వదిలేయండి అని అన్నారని ఇటువంటి వారిని వదిలిపెడితే ప్రజాస్వామ్యానికి ముప్పు అని అతనిని వెంటనే కఠినంగా శిక్షించాలని, ప్రతిఒక్కరు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతరత్నం, ఐఎన్‌టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు బజారన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు ఏపీఎంకు స్వచ్ఛంధ్రా అవార్డు



అవార్డు అందుకున్న సుబ్బయ్య

**కోడుమూరు, మేజర్ న్యూస్ ః** కోడుమూరు మండలంలో చైతన్య ఎంఎంఎస్ ఏపిఎం సుబ్బయ్య స్వచ్ఛాంధ్ర అవార్డు అందుకున్నారు. సుబ్బయ్య రాష్ట్ర మంత్రి టీజీ భరత్, కలెక్టర్ డా.ఏ సిరి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కింద కిచెన్ గార్డెన్ ప్రజెంటేషన్‌పై స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర అవార్డు రావడం జరిగింది. అవార్డు అందుకున్న ఏపిఎం సుబ్బయ్య వెలుగు సిబ్బందితో పాటు బుక్‌కీపర్లు, సిసిలు అభినందనలు తెలిపారు. ఇది మా అందరి వల్ల మా సిబ్బంది కృషి వల్ల సాధించడం జరిగిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీ కొన్న టిప్పర్

**- 6 గంటల విద్యుత్ సరఫరా నిలిపివేత**



**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలో మిట్ట కందల గ్రామా నికి వెళ్లే ప్రధాన రహదారిలో వద్దనున్న విద్యుత్ స్తంభాన్ని టిప్పర్ మంగళవారం ఢీ కొట్టింది దీంతో స్తంభం ముక్కలుగా విరిగిపోయింది. దీంతో భారీ శబ్దం రావ డంతో విద్యుత్ మెరుపులు రావడం జరి గింది. అదృష్టవశాత్తు ఆ సమయంలో మనుషులు ఎవ్వరు ఆ ప్రాంతంలో లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని ప్రజలు పేర్కొన్నారు గమనించిన విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేసి మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 6 గంట ల వరకు ప్రజలు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు స్తంభాన్ని తొలగించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేశారు దీంతో యధావిధిగా విద్యుత్ సరఫరా కొనసాగింది.

# పారిశుద్ధ్య మెరుగుకు చర్యలు తీసుకుంటా

**ః– నూతన ప్రజారోగ్య అధికారి యస్‌బి విష్ణుమూర్తి**



కమీషనర్ విశ్వనాథ్‌ను కలిసిన ప్రజారోగ్య అధికారి

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ ః** నగరంలో పారిశుద్ధ్యం మెరుగునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నూతన ప్రజారోగ్య అధికారి యస్‌బి విష్ణుమూర్తి అన్నారు. మంగళవారం ఆయన నగరపాలక కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. అంతకన్నా ముందు నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం పారిశుద్ధ్య తనిఖీదారులతో సమావేశం నిర్వహించారు.

# సన్మార్గంలో నడవాలని వాల్మీకి దారులు చూయించారు

**★జనసేన నాయకులు లక్ష్మన్న**



వాల్మీకి విగ్రమానికి పూలమాల వేస్తున్న జనసేన నాయకులు లక్ష్మన్న

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** మనవులు సన్మార్గంలో నడవాలని వాల్మీకి మహర్షి ముందే మనకు దారులు చూయించారని ఆయన చూపిన మార్గంలో మానవాలి నడుచుకోవడం ఉత్తమమైన జీవనం అందుతుందని జనసేన మంత్రాలయం ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మన్న పేర్కోన్నారు. మంగళవారం వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి విగ్రమానికి పూలమాల వేసి పూజలు చేపట్టారు. ఈ స్దర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రామయణం అనే మహాకావ్యం రచించి ముందుగానే శ్రీరాముడి దర్మపాలన గురించి తెలిన మహావ్యక్తి మహర్షి వాల్మికి అన్నారు.

**వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు కృషి.. :** వాల్మీకులను ప్రభుత్వం ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానని టిడిపి మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి పేర్కోన్నారు, వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి విగ్రహానికి పూలమాల వేసి పూజలు చేపట్టారు.

**వాల్మీకి జీవితం ఆదర్శం .. వైకాపా నాయకులు ప్రదీప్‌రెడ్డి :** వాల్మీకి మహర్షి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి పిలుపు నిచ్చారు. వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

# వైఎస్‌ఆర్‌సీపీ ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



వాల్మీకి దేవాలయంలో పూజలు చేస్తున్న వైఎస్‌ఆర్సిపి నాయకులు

**గూడూరు మేజర్ న్యూస్ :** రామాయణ మహా కావ్య సృష్టికర్త మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని గూడూరు పట్టణంలో వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ఈసీ) సభ్యులు, మాజీ కుడా చైర్మన్,, కోడుమూరు నియోజకవర్గ సమ న్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూ రు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్, వైఎస్ఆర్సిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. ఒక సామాన్య వ్యక్తిగా పుట్టిన బోయవాడు, అడవిలో పెరిగి సప్తఋషుల బోధనల ద్వారా మహర్షిగా మారాడని అన్నారు. భవిష్యత్తు తరాలకు రామాయణ మహా గ్రంథాన్ని అందించిన మహర్షి వాల్మీకి బోయ కులంలో జన్మించి తన తపస్సు వలన ఋషిగా మారాడని సుమా రు 23 వేల శ్లోకాలతో రామయాణాన్ని రచించారన్నారు.సంస్కారవంతమైన సమా జ నిర్మాణానికి రామాయణ మహాకావ్యం బాటలు వేస్తుందని, ఇంతటి మహోన్నత గ్రంథాన్ని అందిం చిన వాల్మీకిని ప్రతీఒక్క రు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నా రు.కర్నూలు, కోడుమూరు నియోజకవర్గల అబ్జర్వర్ కర్ర హర్షవర్ధన్ రెడ్డి, జడ్పీటీసీ రఘునాథ్‌రెడ్డి, గూడూరు పట్టణ మున్సిపల్ చైర్మన్ జె వెంకటేశ్వర్లు, వైస్‌చైర్మన్‌అస్లాం, వైఎస్ఆర్సీ పీ జిల్లా ఉప అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ ఎల్ వెంకటేశ్వర్లు, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, కోడు మూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు, కౌన్సిల ర్ కుమార్, కోడుమూరు మండల కన్వీనర్ రమేష్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి శివ రాముడు, రవి కుమార్ రెడ్డి, వాలంట రీ విభాగం జిల్లా కార్యదర్శి తేనేశ్వర్ రెడ్డి, ఉల్చాల రామ్ మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ మాదాలు,గూడూరు పట్టణ కన్వీనర్ అబెల్, వైస్ కన్వీనర్ గంగాధర్, వార్డు మెంబెర్స్ విష్ణు దాస్, హనుమంత్, లింగన్న, గిడ్డయ్య ,చంటి, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దకడుబూరు లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు







**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని నౌలకల్. చిన్న తుంభ ళం. హనుమాపురం. హెచ్. మురువణి. కం భళదిన్నే. జాలవాడీ. కంభళదహల్. పెద్దక డబూరు. తదితరగ్రామాలలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీ కి సంఘాలనాయకులు ఘనంగా నిర్వహిం చారు. ముందుగా మండల కేంద్ర మైన పెద్దకడుబూరు గ్రామంలో తెలుగు దేశం పార్టీకిచెందిన నాయకులు నరవరమాకాం త రెడ్డి. అలాగే మండల టిడిపి అధ్యక్షుడు గవిగట్టు మల్లికార్జున. టౌన్ అధ్యక్షులు మల్లికార్జునతోపాటు మరి కొందరు వాల్మీకి లు స్థానిక బస్టాండ్ ఆవరణంలో నెలకొల్పి న వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం వాల్మీకి చిత్రం పటానికి పూల మాలలు వేసి మేళా తాళాలతోను డ్రమ్సుల తోను గ్రామంలోని ప్రధాన రహదారి గుండా భారీగా ఊరేగింపునిర్వహించారు. ఈఊరేగింపులోఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎఎస్ఐ శివరా మ్ అధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా నౌలకల్ గ్రామంలో వైస్సార్సీపీ నాయకులు బోయ హనుమంతు అద్వర్యంలో మరికొంత మంది నాయకులు కలసి వాల్మీకి. విగ్రహాని కి పూలమాలలు వేశారు. అలాగే చిన్న తుంభళం గ్రామంలో టిడిపి పార్టీ కి చెందిన వీరేష్ గౌడ్.కందనాతి మీసేవా నరసప్ప.మరికొంత మంది వాల్మీకిలు వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా కంభళదహల్. కంభళదిన్నే. హెచ్. మురువణీ ముచ్చిగేరి. చిన్న తుంభళం. కల్లుకుంట.జాలవాడీ తదతర గ్రామాలలో కూడా స్థానిక వాల్మీకిలు వాల్మీకి జయంతి పురస్కా రించుకుని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కృష్ణగిరి గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పై బస్టాండ్ ప్రాంగణంలో వైభవంగా వేడుకలను నిర్వహి ంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకొని సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఏపీవీబీఎస్ సభ్యులు బోయ గిరిష్ కుమార్,అంకాల నరేంద్ర,జింకల మధు,బోయ పవన్‌కుమార్, బోయ వీరనాగేంద్ర, శ్రీకాంత్,తలారి రామాంజనేయులు, బి.వెంకట రాముడు,బి. మాదులు,రాముడు,ఇంకా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వన్య ప్రాణుల వారోత్సవాలు




బ్యానర్‌తో అటవీ అధికారులు వన సంరక్షణ కమిటీ సభ్యులు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** వన్య ప్రాణుల సంరక్షణ వారో త్సవాలలో భాగంగా వెలుగో డు అటవీ డివిజన్‌లోని గుం డు మల్లేలమ్మ బేస్ క్యాంప్ నందు ఆత్మకూరు డివిజన్ బీడీపీటీ విఘ్నేస్ అప్పావ్ ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. వెలుగోడు ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ గోపీ మాట్లాడుతూ వన్య ప్రాణుల సంరక్షణ వల్ల అడవి అభివృద్ధి చెందుతుంది అనడంలో అతిశయోక్తి లేదని, కావున ప్రతి ఒక్కరూ వన్య ప్రాణులను వేటాడటం మాని వన్య ప్రాణులను సంరక్షించా లని ఆయన అన్నారు. వెలుగోడు ఇన్‌చార్జి రేంజ్ అధికారి తాహీర్ మాట్లా డుతూ వన్య ప్రాణులను వేటాడే వారి వివరాలను అటవీ అధికారులకు చెబితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. అటవీ ప్రాంతం లో ప్లాస్టిక్, తదితర వ్యర్థ పదార్థాలను వేయడం వల్ల వన్య ప్రాణులకు ముప్పు ఏర్పడుతుందని, అలా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సూర్య
బుధవారం | 08 అక్టోబరు 2025

# ఏదీ స్వచ్ఛాంధ్రా.. స్వర్ణాంధ్రా..!!

**-డంపు యార్డును తలపిస్తున్న ఎంపీడీవో కార్యాలయ ఆవరణం..**
**-కర్నూలు ఎంఈఓ కార్యాలయ స్టోర్ రూమ్ చెత్తంతా ఇక్కడే..**


కర్నూలు ఎంపీడీవో కార్యాలయం సమీపంలో వేసిన చెత్త దృశ్యం

**కర్నూలు జడ్పీ, మేజర్ న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర..స్వర్ణాంధ్ర పేరుతో రాష్ట్ర ప్రభుత్వం లక్షలు.. కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. స్వచ్ఛ ఆంధ్ర తోనే.. స్వర్ణ ఆంధ్ర సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా అన్ని డిపార్ట్మెంట్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం కృషి చేసిన వారికి ఇటీవలే రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అవార్డులను సైతం అందజేశారు. అయితే స్వచ్ఛ ఆంధ్రలో ప్రధాన పాత్ర పోషించేది గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ. ఈ శాఖ జిల్లా అధికారులు, మండల అధికారులు ఉండే కార్యాలయ సమీపంలోనే చెత్తను వేసి డంపు యార్డ్ గా మార్చారు. జిల్లా పరిషత్ ఆవరణంలో కర్నూల్ మండల అభివృద్ధి అధికారి కార్యాలయం, మండల పరిషత్ భవనం ఉంది. ఇక్కడ ఎంఈఓ కార్యాలయంలోని చెత్తనంత తెచ్చి వేశారు. ఆ చెత్తలో విద్యార్థులకు ఉపయోగపడే బూట్లు, టైలు, పుస్తకాలు తదితరుల వస్తువులను వృధాగా వేయడం ఆ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. వాటితో ఆ సమీప ప్రాంతమంతా డంపు యార్డ్ ని తలపించేలా కనిపిస్తుంది. జిల్లా కేంద్రంలోని అపరిశుభ్రతను చూసి ఇక్కడికి వచ్చిన ప్రజలు చర్చించుకుంటున్నారు. అటువైపు వెళుతున్న అధికారులు సైతం చూసి చూడనట్లు ఉండడం శోచనీయం.

# జడ్పిలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

**కర్నూలు జడ్పి, మేజర్న్యూస్ ః** కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జడ్పి ముఖ్య కార్యనిర్వాహణాధికారి జి నాసరరెడ్డి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి పురాతన భారతీయ రుషి అని రామాయణం అనే మహా కావ్యాన్ని రచించిన ఆది కవి అన్నారు. తన జీవితంలో రామాయణాన్ని రచించి, హిందూ ధర్మానికి దిశ నిర్దేశం చేసిన గొప్ప ఆధ్యాత్మిక గురువుగా ప్రసిద్ధి చెందారన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎంపిడిఓ, పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**జనసేన ఆధ్వర్యంలో ః** వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని ధర్నా చౌక్ వద్దనున్న వాల్మీకి మహర్షి విగ్రహానికి జనసేన రాయలసీమ జోన్ కన్వీనర్ పవన్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. వాల్మీకి మహర్షి రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన విధానాన్ని జనసైనికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మౌలాలి, రాజగోపాల్, సుధాకర్, సాయి, శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.



వాల్మీకి జయంతి వేడుకల్లో జడ్పి సిఈఓ, సిబ్బంది, వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసిన జనసేన నాయకులు

# అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి


అధికారులతో చర్చిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ ః** ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనలో పోలీస్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. మంగళవారం నన్నూరు సమీపంలోని రాగమయూరి వద్ద పార్కింగ్ ప్రదేశాలు, రూట్ డైవర్షన్, హెలిప్యాడ్ ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభకు కర్నూలు, నంద్యాల జిల్లాల నలుమూలల నుండి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ చూసుకోవాలన్నారు. ప్రజలు, ప్రముఖులు పెద్దసంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున తీసుకోవాల్సిన బాధ్యత చర్యలు, చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులు అప్రమత్తంగా పనిచేయాలన్నారు. అన్ని శాఖల అధికారులతో పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈయన వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, ఇంటలిజెన్స్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జలమయమైన తోడేళ్లపల్లె..నీట మునిగిన వందలాది ఎకరాలు

**లోతట్టు ప్రాంతాలు జలమయం**
**సందర్శించిన సర్పంచ్, సొసైటీ ఛైర్మెన్**
**ప్రభుత్వానికి నివేదిక అందిస్తాం..తహసీల్దార్**




**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** గత తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాలకు చాగలమర్రి మండల పరిధిలోని ముత్యాలపాడు ఎర్ర చెరువు అలుగు పొంగి మండల పరిధిలోని చూడలపల్లి గ్రామంలోని బీసీ కాలనీ లోతట్టు ప్రాంతమంతా జలదిగ్బంధంలో ఉంది దీంతో గ్రామంలోని సుమారు 100 ఎకరాలకు పైగా పంట పొలాల్లోకి నీరు ప్రవహించి మునిగిపోయాయి. మంగళవారం తెల్లవారుజామున గ్రామ సర్పంచ్ గోవిందయ్య, సింగిల్ విండో అధ్యక్షులు హుస్సేన్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు, కన్వీనర్, లాయర్ నరసింహారెడ్డి, లోతట్టు ప్రాంతాలను తిరిగి అప్రమత్తంగా ఉండాలని కోరారు. మండల అధ్యక్షులు వీరభద్రుడు, తాసిల్దార్ విజయ్ కుమార్లు లొతట్టు ప్రాంతాలను తిరిగి అప్రమత్తంగా ఉండాలని కోరారు. జలమయమైన పంటల వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని ఆయన తెలిపారు. వర్షపావ పరిస్థితి వల్ల దెబ్బతిన్న పంటలను కూడా పరిశీలించడం జరుగుతుందన్నారు. తాసిల్దార్ వెంట వీఆర్వో చంద్రనాయక్, రమణారెడ్డి రంగయ్య గిరిరాజు తదితరులు ఉన్నారు.

# ప్రధాని పర్యటనకు జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**ః- స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్అధికారి వీరపాండియన్**


మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ వీరపాండియన్

**కర్నూలు, మేజర్న్యూస్ ః** ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి రాష్ట్ర స్థాయి అధికారులతో జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలని ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్అధికారి వీరపాండియన్ ఆదేశించారు. మంగళవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి, విధులు కేటాయించిన అధికారులతో స్పెషల్ ఆఫీసర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి కార్యక్రమం నిర్వహించేందుకు రాష్ట్రస్థాయి ఐఏఎస్, ఐపిఎస్ అధికారులకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. వీరంతా గతంలో ప్రధానమంత్రి పర్యటన కార్యక్రమాల విధులను నిర్వర్తించిన వారన్నారు. విధి నిర్వహణలో స్పష్టత కలిగి ఉండాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి ఆయా ఏర్పాట్లకు సంబంధించి విధులు కేటాయించిన అధికారులతో మాట్లాడారు. ఈ సమావేశంలో జెసి డా.బి నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్అండ్బి ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, కమర్షియల్ టాక్స్ జాయింట్ కమీషనర్ నీరజ, మున్సిపల్ కమీషనర్ విశ్వనాథ్, హౌసింగ్ పిడి చిరంజీవి, హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ శాంతికళ, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, డిపిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాలేజీ నుండి కాపురానికి మైనర్ బాలిక..

**ః- కర్నూలులో బాలల సంరక్షణ సంక్షేమ విభాగాల తీరుపై విమర్శలు**
**ః- మైనర్ బాలిక సంక్షేమంలో నిర్లక్ష్యం**
**ః- లోపాయికారి ఒప్పందాలతో రాజీ పడ్డారా..?**
**ః- ప్రమాదంలో బాలబాలికల రక్షణ, సంక్షేమం**

**కర్నూలు, మేజర్న్యూస్ ః**

కర్నూలు జిల్లాలో బాలల సంరక్ష ణ, బాలల సంక్షేమ శాఖల పనితీరుపై విభిన్న కథనాలు వెలుగు చూస్తున్నాయి. పిల్లల రక్షణకు నియమించబడిన అధికారులు సంక్షేమం పేరుతో నిర్ణయాలు తీసుకునే సభ్యుల తీరుపై ప్రజా సంఘాలు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. బాలల సంరక్షణ అధికారులు పిల్లలను హిం స, దుర్వినియోగం, నిర్లక్ష్యం, బాల్య వివాహం, ట్రాఫికింగ్ వంటి హానికర పరిస్థితుల నుండి రక్షించాల్సి ఉంటుంది. అదే సమయంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు బాలల సంక్షేమం, సాంఘీక, విద్య, ఆరోగ్య, మానసిక అభివృద్ధికి సంబంధించిన చర్యలు తీసుకోవాలి. కానీ కర్నూలు నగరానికి చెందిన జిల్లా బాలల సంరక్షణ అధికారులు ఇటీవల ఒక బాల్య వివాహాన్ని అడ్డుకున్న తర్వాత జరిగిన పరిణామాలు ఈ రెండు విభాగాల తీరుపై సందేహాలు రేకెత్తించాయి. ఆగస్టు నెల 30న రేణుక ధరణి అనే మైనర్ బాలిక వివాహం జరగబోతుందని సమాచారం అందుకున్న జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని బాల్య వివాహాన్ని నిరోధించారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి బాలికను రక్షణలోకి తీసుకున్నారు. అయితే తర్వాత కూడా తల్లిదండ్రులు దొంగచాటుగా వివాహం జరిపించారని అధికారులు గుర్తించారు. తర్వాత బాలికను అబ్బాయి ఇంటి నుండి తీసుకొచ్చి చైల్డ్ వెల్ఫేర్కమిటీ సభ్యుల ముందు సెప్టెంబరు 11వ తేదీన హాజరు పరిచారు. కమిటీ సభ్యులు బాలిక చదువుకునే వయసులో ఉందని భావించి చదువును కొనసాగించేందుకు లక్ష్మీపురం కెజీబివి కాలేజీలో మొదటి సంవత్సరం అడ్మిషన్ చేయించారు. అయితే ఇంత ముఖ్యమైన సందర్భంలో కూడా అధికారులు, సంక్షేమ సభ్యులు లేదా స్టాఫ్ ఎవ్వరూ లేకుండా బాలికను తల్లిదండ్రుల చేతుల మీదుగా కాలేజీకి పంపించడం అనేక ప్రశ్నలు లేవనెత్తింది. సెప్టెంబరు 23న పదిరోజులకే తల్లిదండ్రులు తిరిగి కమిటీ ముందుకు వచ్చి అమ్మాయి చదవలేకపోతుంది..చచ్చిపోతానంటుంది..అని చెప్పి ఆమెను ఇంటికి తీసుకెళ్లేందుకు అనుమతి తీసుకున్నారు. అయితే ఆ తర్వాత వారు చేసిన చర్యలు మరింత అనుమానస్పదంగా మారాయి. పదిహేను రోజులకు ఒకసారి బాలికను కమిటీ ముందు హాజరు పరుస్తాము అని చెప్పి వెళ్లిన తల్లిదండ్రులు నేరుగా బాలికను అబ్బాయి ఇంటికి తీసుకెళ్లి కాపురం ప్రారంభించారు. ఈ సంఘటనతో ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. బాలల సంరక్షణ అధికారులు ప్రాణపణంగా రక్షించిన మైనర్ బాలికను సంక్షేమ కమిటీ సభ్యులు తమ నిర్ణయాలతో తిరిగి ప్రమాదంలోకి నెట్టేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇది ముమ్మాటికి ఓ మైనర్ బాలిక హక్కులను కాలరాసే చర్య అని ఇంత పెద్దలోపం చోటు చేసుకున్నా జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉన్నతాధికారులు విచారణ జరపకపోవడం జిల్లా మరియు రాష్ట్ర బాలల సంరక్షణ, సంక్షేమ అధికారుల దృష్టిని ఈ అంశంపై సారించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని బాలిక భవిష్యత్తు రక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నాయి. ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే కర్నూలు జిల్లాలో బాలబాలికల రక్షణ కనుమరుగైపోతుందనే ఆందోళన స్థానికంగా వ్యక్తమవుతుంది.

**బాలల రక్షణ, సంక్షేమంలో సమన్వయ లోపం ః** రేణుకా ధరణి కేసు ఒక్కటే కాదు ఇటీవలకాలంలో కర్నూలు జిల్లాలో బాలల రక్షణ, సంక్షేమ విభాగాల మద్య సమన్వయం లోపించిందనే వాదనలు బలపడుతున్నాయి. రక్షణ విభాగంఒక దిశగా ప్రయత్నిస్తూ, సంక్షేమం విభాగం మరో దిశగా వ్యవహరిస్తోందనే విమర్శలు పెరుగుతున్నాయి. చట్టపరంగా ఈ రెండు విభాగాలు ఒకే మహిళ, శిశు సంక్షేమ శాఖ కింద ఉన్నప్పటికీ పరస్పర సహకారం లేకపోవడమే పిల్లల భద్రతకు ప్రధాన అడ్డంకిగా మారింది. రక్షణ అధికారులు పిల్లలను ప్రమాదం నుండి బయటకు తీసుకొచ్చిన తర్వాత వారి భవిష్యత్తు నిర్ణయాలు సంక్షేమ కమిటీ సభ్యులపై ఆధారపడుతున్నాయి. కానీ ఆ నిర్ణయాలు చాలా సందర్భాల్లో పిల్లల శ్రేయస్సు కంటే తల్లిదండ్రుల ఒత్తిళ్ల దిశగా సొంత నిర్ణయాలపై సాగుతున్నాయి. పిల్లల రక్షణలో సున్నితంగా వ్యవహరించాల్సిన చోట కొంత మంది సభ్యులు తమ స్వతంత్ర నిర్ణయాలతో పనిచేయడం వల్ల చట్టబద్ధమైన రక్షణ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం తగ్గుతోంది. బాల సంక్షేమానికి కేటాయించిన పథకాలు కౌన్సిలింగ్, తాత్కాలిక ఆశ్రయ గృహాలు, విద్యా సదుపా యాలు, సరైన పర్యవేక్షణ లేకుండా నామమాత్రంగా నడుస్తున్నాయని, స్థానిక స్వచ్ఛంధ సంస్థలు ఆరోపిస్తున్నా యి. ఇక బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవహారాలు లాంటి అంశాల్లో రక్షణ అధికారులు చర్యలు తీసుకున్న ప్పటికీ వాటికి తగిన అనుసంధానం లేకపోవడం వల్ల పిల్లలు మళ్లీ అదే పరిస్థితుల్లోకి వెళ్తున్నారు. ప్రజా సంఘాలు, బాలల హక్కుల కోసం పోరాడే సంస్థలు ఈ రెండు విభాగాల మధ్య సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రతీ రక్షణ కేసుపై సమగ్ర సమీక్ష జరపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. బాలల రక్షణ అనేది కేవలం చట్టపరమైన బాధ్యత కాదు అది మానవతా కర్తవ్యమూ అని సామాజిక కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు. సమయానికి చర్యలు తీసుకోకపోతే "రక్షణ" అనే పథం కాగితాలపైనే మిగిలిపోతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.